క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నంద్యాల: గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ 2024 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ గురువారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రవికుమార్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు జయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనంకి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ గోపీనాథ్, ట్రెజరర్ జగదీశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీలు ఖాజా హుసేన్, శివ శంకర్, శీను, సభ్యులు నాగమల్లేష్, సుధాకర్ పాల్గొన్నారు.

పిల్లలు బడిలోనే ఉండాలి

చాగలమర్రి: బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని స్థానిక చైతన్య భారతి విద్యార్థులు గ్రామంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ న్యామతుల్లా, కరస్పాండెంట్ మల్లికార్జున ఆధ్వర్యంలో పాఠశాల నుంచి ముత్యాలపాడు బస్టాండు, పెద్దమకానం, మొయిన్‌బజార్, పాతబస్టాండ్ నుంచి తిరిగి పాఠశాల చేరుకుంది. విద్యార్థులు మానవహారంగా ఏర్పడి బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి, పిల్లలు బడికి, పెద్దలు పనికి అని నినాదాలు చేశారు.

బోధనలో సాంకేతికతను వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న నరసింహులు

నంద్యాల(న్యూటౌన్): విద్యావ్యవస్థలో అధ్యాపకులు టెక్నాలజీని వినియోగించుకోవాలని రాయలసీమ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ వై.నరసింహులు తెలిపారు. గురువారం స్థానిక శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఎన్ఈపీ–2020 పై అవగాహన కార్యక్రమం డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. నరసింహులు మాట్లాడుతూ ప్రతిభ, నైపుణ్యం ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలన్నారు. ప్రతి విద్యార్థి సమానమైన ప్రావీణ్యతను పొందేలా అధ్యాపకులు తమ బోధన వీడియోలను వెబ్‌సైట్‌లో ఉంచాలని చెప్పారు. ప్రిన్సిపాల్ సుబ్బయ్య, డైరెక్టర్ హేమంత్‌రెడ్డి పాల్గొన్నారు.


ఇంటింటికీ సంక్షేమ పథకాలు



ప్రచారం చేస్తున్న గంగుల అవంతిరెడ్డి

ఆళ్లగడ్డ: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు గంగుల అవంతిరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆదర్శ అభ్యుదయ కాలనీలో గురువారం రాత్రి ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. గడప గడపకు వెళ్లి మహిళలను కలుసుకుని పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, సోముల రాధ, మోబిన్, న్యాయవాది సరిత, నజీర్, ఉన్నారు.

నగల స్వాధీనంపై విచారణ



విచారణ చేస్తున్న డీసీ గురుప్రసాద్

నంద్యాల(వ్యవసాయం): శ్రీచంద్రశేఖర కాళికాంబ దేవాలయంలో అమ్మవారికి అలంకరించే ఆభరణాలను దేవదాయ శాఖ స్వాధీనం చేసుకోవాలనే ఫిర్యాదు మేరకు గురువారం ఆ శాఖ అధికారులు స్థానిక గాంధీచౌక్‌లోని ఆలయంలో విచారణ చేపట్టారు. ప్రతి వారం మంగళ, శుక్రవారాలు, ఇతర పండుగ రోజుల్లో అమ్మవారికి బంగారు కిరీటం, పాదాలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అయితే ఆ ఆభరణాలు శ్రీ కాళిమాత సేవా సమితి సభ్యులకు చెందినవి. వీటిని ఎండోమెంట్ శాఖ పరిధిలోకి తీసుకురావాలని ఓ వ్యక్తి ఆ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో గురువారం డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారుడు విచారణకు హాజరు కాకపోవడంతో నగలపై రాత పూర్వక సమాధానం ఇవ్వాలని సమితి సభ్యులను ఆదేశించారు. ఆలయ చైర్మన్ ఆరవేటి శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు లక్ష్మి, విజయకుమార్, ఈఓ లక్ష్మీనారాయణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం

నంద్యాల(అర్బన్): స్థానిక కల్పనా సెంటర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ 139వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల రామోహన్‌రావు, పట్టణ కార్యదర్శి చింతలయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గుట్టకొండ నరసింహ స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన కాల్వ గోడలు



సాఫీగా సాగుతూ.. పంటలు తడుపుతూ

తెలుగుగంగ మొదలైనప్పటి నుంచి కాల్వలను పట్టించుకోకపోవడంతో శిథిలమై ఆనవాళ్లు కోల్పోయాయి. దీంతో చివరి ఆయకట్టుకు నీరందక లక్ష్యం నెరవేరలేదు. కాల్వలను బాగు చేయాలని రైతులు గత పాలకులకు విన్నవించినా పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కాల్వల మరమ్మతులకు పూనుకుంది. ఇందుకు రూ.20 కోట్లు వెచ్చించి నీరు సాఫీగా పారేలా చర్యలు చేపట్టడంతో అన్నదాతలు పుష్టిగా పంటలు పండించి లాభాలు మూటగట్టుకున్నారు.

- రూ.20 కోట్లతో తెలుగుగంగ కాల్వల మరమ్మతులు
- గండ్లు పూడ్చివేత, బలోపేతమైన కట్టలు
- పూడిక తొలగింపు, కల్వర్టుల నిర్మాణం
- చివరి ఆయకట్టు వరకు అందిన నీరు
- పండిన పంటలు
- లాభాలు మూటగట్టుకున్న రైతాంగం

రుద్రవరం: శిథిలమైన తెలుగుగంగ కాల్వల పునర్నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రూ.20 కోట్లు మంజూరు చేసి మండలంలోని 21వ బ్లాక్ ఉప ప్రధాన కాల్వ మొదలు చాగలమర్రి మండలంలోని 37వ బ్లాక్ కాల్వ వరకు పనులు చేయించింది. వాటితో పాటు కాల్వలపై, కట్టలకు పడిన గండ్లను పూడ్పించడం, కట్టలపై ఏపుగా పెరిగిన ముళ్ల పొదలను తొలగించడం, మట్టి తోలి కట్టలను బలోపేతం చేయడం, కాల్వ అంతర్భాగంలో పేరుకుపోయిన పూడికను తొలగించడం, కొత్త కల్వర్టులు నిర్మించడంతో కాల్వల్లో నీరు సాఫీగా పారేందుకు మార్గం సుగమమైంది. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ప్రభుత్వం ఆరు విడతలుగా వారబందీ పద్ధతిలో సాగు నీరు విడదల చేయడంతో చివరి ఆయకట్టు వరకు నీరందింది. ఆ నీటితో పంటలతో పాటు చెరువులు,కుంటలు నింపుకున్నారు. చెరువులు, కుంటలకు వెళ్లే కాల్వల్లో కూడా పూడిక తొలగించారు. దీంతో మండలంలోని 21 గ్రామ పంచాయతీల రైతులు వరి,మొక్కజొన్న,మినుము,జొన్న,పత్తి,మిర్చి వంటి పంటలు సాగు చేసి మంచి దిగుబడులు సాధించారు. ధరలు కూడా కలిసి రావడంతో లాభాల చూశారు.



హరినగరం సమీపంలో కాల్వపై నిర్మించిన కల్వర్టు

లాభం లేదనుకున్నారు : ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుంచి తెలుగగంగ కాల్వలను పట్టించుకోకపోవడంతో కాల్వలు ధ్వంసమయ్యాయి. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందక అన్నదాతలు పంటలకు దూరమయ్యారు. కాల్వలు బాగు చేయాలని రైతన్నలు గత ప్రజాప్రతినిధులను వేడుకున్నారు. వాటి నిర్మాణం వల్ల తమకు 'లాభం' లేదనుకున్నారేమో.. కనీసం తట్టెడు పూడికను కూడా తొలగించలేదు. కాల్వలు మరింత శిథిలమై నీరు పారడమే గగనమయ్యేలా పరిస్థితి మారింది. దీంతో పంటల సాగుపై రైతుల్లో ఆందోళన నెలకొంది.

అన్నదాత బాగుండాలని : ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రైతన్నల సమస్యను గమనించి వెంటనే నిధులు మంజూరు చేసి కాల్వలను బాగు చేయించింది. దీంతో చివరి ఆయకట్టు వరకు పంటలకు పుష్కలంగా నీరందింది. వర్షాభావ పరిస్థితుల్లోనూ ఎకరాకు 45 సంచుల వరకు వరి దిగుబడి సాధించారు. వరుణుడు ముఖం చాటేసినప్పటికీ మునుపెన్నడూ లేనంత దిగుబడి సాధించడంతో వారి మోములో సంతోషం విరబూసింది.



టి.లింగందిన్నె సమీపంలో కాల్వలో పూడిక తొలగించిన దృశ్యం

భూగర్భ జలాలు పెరిగాయి



కాల్వలకు మరమ్మతులు చేయించడంతో దిగువకు సాగునీరు సులువుగా పారుతుంది. దీంతో భూగర్భ జలాలు పెరిగి చుట్టు పక్కల ఉన్న బోరు మోటార్ల నుంచి కూడా నీరు బాగా అందుతుంది. అటు కాల్వ, ఇటు బోరు మోటార్ సాయంతో రెండెకరాల్లో వరి పంట సాగు చేశా. ఎకరానికి 45 బస్తాల ప్రకారం దిగుబడి వచ్చింది. గిట్టుబాటు ధర లభించడంతో బాగా మిగిలింది. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కాల్వలను బలోపేతం చేయడంవల్లే మేం పంట పండించుకున్నాం.

– రాజు,రైతు హరినగరం

అవస్థలు తప్పాయి



కాల్వ కట్టలపై ముళ్ల పొదలు పెరిగి పొలాల రాక పోకలకు అవస్థలు పడేవాళ్లం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక వాటిని పూర్తిగా తొలగించారు. కాల్వలకు మరమ్మతులు చేసి పూడిక తొలగించారు. ఇప్పుడు ఆ ఇబ్బందులు లేవు. కాల్వ ద్వారా సాఫీగా సాగు నీరు అందడంతో హరినగరం సమీపంలో ఎనిమిదెకాల పొలంలో వరి, మినుము పంటలు మంచిగా పండించుకున్నా. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– ఎర్రన్న,రైతు టీ.లింగదిన్నె

గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు



మూడుదశాబ్దాల కింద కాల్వలు నిర్మించారు. గత ప్రభుత్వాలు కాల్వలను ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో కాల్వల్లో పూడిక పేరుకొని దిగువకు నీరు పారేది కాదు. సాగునీరు అందక పంటలు పండించుకోలేక అప్పులు మిగిలేవి. జగనన్న ప్రభుత్వం వచ్చాక కాల్వలను బాగు చేశారు. దీంతో సాగు నీరు సులువుగా చివరి వరకు పారుతోంది. ఈ ఏడాది పంటలు మంచిగా పండించుకొని లాభాలు గడించాం.

– వెంకటసుబ్బయ్య,రైతు టీ.లింగందిన్నె

కల్వర్టులు నిర్మించారు



శిథిలావస్థకు చేరిన కాల్వకు మర్మతులు చేయించడంతో పాటు దెబ్బతిన్న పాత కల్వర్టులను తొలగించి నూతనంగా నిర్మించారు. కాల్వల గండ్లు పూడ్చడంతో నీటి వృథా లేకుండా సవ్యంగా దిగువకు పారుతోంది. 24వ బ్లాక్ కాల్వ కింద ఉన్న నాలుగెకరాల్లో వరి పంట బాగా పండించుకున్నా.

– రామపుల్లయ్య,రైతు హరినగరం

పేదలకు అండగా జగనన్న



ఆర్.జంబులదిన్నెలో లబ్ధిదారుకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల

ఉయ్యాలవాడ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఆర్.జంబులదిన్నె గ్రామంలో జెడ్పీటీసీ కసాని పుణ్యలక్ష్మిదేవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు సత్తిగారి బాలిరెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ అడిగి తెలుసుకున్నారు. పథకాల వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను వారికి అందించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు పోచా వెంకటరెడ్డి, బుడ్డా విష్ణువర్ధన్‌రెడ్డి, మండల బూత్ కన్వీనర్ పల్లె గురుప్రసాద్‌రెడ్డి, ఉప సర్పంచ్ పార్థసారథిరెడ్డి, నాయకులు సరాబు దస్తగిరి, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నూరు భాస్కర్‌రెడ్డి, బావిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, ఎంఈఓ వీరప్రతాప్‌రెడ్డి, ఈఓపీఆర్‌డి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి విజయదీప్తి పాల్గొన్నారు.

పింఛన్ల పెంపు హర్షణీయం



మాట్లాడుతున్న మాబున్నిసా

నంద్యాల(సిటీ): జనవరి1 నుంచి పింఛన్లు పెంచుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంపై కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా అధ్యక్షతన, కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టిన అన్ని అంశాలను సభ్యులు ఆమోదించారు.

సమస్యలను పట్టించుకోండి..

పట్టణంలోని 39వ వార్డు రోజాకుంటలో శ్రీగణపతి, నాగలింగేశ్వరాలయం, వెంకటేశ్వరాలయం, మసీదు, షాదీఖాన ఇవన్నీ ఒకే చోట ఉండడంతో టౌన్ హాల్‌కు సంబంధించిన ఖాళీ స్థలాన్ని తాత్కాలికంగా పార్కింగ్ కోసం నెలకు రూ.5వేల అద్దెను దేవస్థానం వారు చెల్లించడానికి అనుమతివ్వాలని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు అధికారులు. అయితే భక్తులు ఉచితంగా పార్కింగ్ చేసుకునేలా చూడాలని పలువురు సభ్యులు కమిషనర్, చైర్‌పర్సన్‌ను కోరారు. సలాముల్లా మాట్లాడుతూ గత సమావేశంలో వార్డుల్లో పనులను పర్యవేక్షించడానికి కమిటీలను రూపొందించాలని కమిషనర్‌కు సూచించామని, అయినా ఎందుకు కమిటీలు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. సమాధానం ఇవ్వాలని చైర్‌పర్సన్ కమిషనర్‌ను కోరగా.. గడువు కావాలని ఆయన చెప్పడంపై సభ్యులు, చైర్‌పర్సన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 25వ వార్డు కౌన్సిలర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ తన వార్డులో చిన్న చిన్న సమస్యలు పరిష్కరించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. వైస్ చైర్మన్ పాంషావలి మాట్లాడుతూ గత కౌన్సిల్‌లో లేవనెత్తిన ట్రాక్టర్ల విషయంపై అధికారులు ఇంతవరకు సమాధానం చెప్పక పోవడం శోచనీయమన్నారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, ఎంఈఈ రమణమూర్తి, డీఈఈలు మధుకుమార్, శ్రీనివాసరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

దొర్నిపాడు:సైబర్ నేరగాళ్లు పల్లెవాసులను లక్ష్యంగా పెట్టుకొని డబ్బులు దండుకుంటున్నారని వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తిరుపాల్ గురువారం సూచించారు. మండలంలోని వెంకటేశ్వనగరంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ప్రైవేటు రుణ యాప్‌ల వలలో చిక్కుకొని జీవితాలను చెడగొట్టుకుంటున్నారని, తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తుండాలని చెప్పారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

నంద్యాల(అర్బన్): పీఆర్సీ కమిషన్ సిఫార్సులు ఆలస్యమవుతున్న కారణంగా ఉద్యోగ సంఘాలతో చర్చించి ప్రభుత్వం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఏపీ నాన్ గెజిటెడ్స్ ఆఫీసర్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు వెంగళరెడ్డి కోరారు. స్థానిక కార్యాలయంలో గురువారం 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరిరెడ్డి, నంద్యాల తాలూకా అధ్యక్షుడు మణిశేఖర్‌రెడ్డి, కార్యదర్శి హుసేన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

శిరివెళ్ల: మండలంలో సిమెంట్ రోడ్ల నిర్మాణాల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గురువారం యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో రూ.35 లక్షలతో చేపట్టిన రోడ్లను సర్పంచ్ సుభహాన్ ప్రారంభించారు. అలాగే బోయలకుంట్లలో చేపట్టిన పనులకు సర్పంచు జింకల నాగన్న భూమి పూజ చేశారు. ఆయా వార్డుల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఉయ్యాలవాడ : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మండలంలోని పెద్దయమ్మనూరు, ఇంజేడు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామ సభలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న పీఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్, అటల్ ఫించన్ యోజన, పీఎంఏవై ఆవాస్ యోజన తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు నూర్‌బాషా, రాజశేఖర్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు టీడీపీని నమ్మరు



బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల (సిటీ): టీడీపీ హయాంలో పేదలకు ఒక్క సెంటు కూడా ఇళ్ల నిర్మాణాలకు ఇవ్వలేదని, అలాగే వారికి ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని, అలాంటి ఆ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి విమర్శించారు. గురువారం 20వ వార్డు లలితానగర్‌లో కౌన్సిలర్ మురళీ, వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్‌తో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తెలియజేయాలని స్థానికులను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని మార్చామని చెప్పుకుంటున్న టీడీపీ నాయకులు కనీసం తమ హయాంలో ఒక్క గృహాన్ని నిర్మించిన పాపాన పోలేదన్నారు. అలాంటి వారు జగనన్న తెచ్చిన సంక్షేమాన్ని మించి పథకాలు అందజేస్తామని చెబుతూ మోసం చేసేందుకు వస్తున్నారని, వారిని నమ్మొద్దని ప్రజలను కోరారు. పాలనలో కొత్తదనాన్ని చూపి, అర్హులందరికీ ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందజేసిన ఏకైక నాయకుడు జగనన్న మాత్రమేనన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, చైర్‌పర్సన్ మాబున్నీసా, ఎపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ శశికళరెడ్డి, నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రఘురాం రెడ్డి, రమణారెడ్డి, గోవిందరెడ్డి, అజయ్, సాయి, రమణ, పార్థుడు, జలీల్, శంకర్ పాల్గొన్నారు.

అవగాహనతో కుష్టు వ్యాధి దూరం



మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ

నంద్యాల టౌన్: సరైన అవగాహనతో తగిన జాగ్రత్తలు తీసుకోవటం వల్ల కుష్టు వ్యాధిని నిర్మూలించవచ్చని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. పట్టణంలోని జగజ్జననీ నగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న లెప్రసీ సర్వేలో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేస్తున్నారన్నారు. వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహిస్తామని, నిర్ధారణ అయితే వారిని వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి తగిన చికిత్స అందించేలా వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ శారద బాయి, భావన, పారా మెడికల్ ఆఫీసర్ విజయ కుమార్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయండి..

ఆశా కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ సూచించారు. గురువారం స్థానిక కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు యూనిఫాం అందించారు. డాక్టర్ ప్రసన్న లక్ష్మీ, డెమో ఆఫీసర్ రవీంద్ర నాయక్, చిన్న వీరన్న ఉన్నారు.

దమ్ము చూపేలా..దుమ్ము రేగేలా



దొర్నిపాడులో కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

దొర్నిపాడు: మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగుతున్నాయి. గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, షటిల్ పోటీలను ఎంపీడీఓ సుబ్బారెడ్డి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ మల్లయ్య, పీడీలు దేవంద్ర, శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు నాగార్జున, మహేష్ పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): గ్రామీణ క్రీడాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఆడుదాం ఆంధ్ర పోటీలు చక్కటి వేదిక అని డీపీఓ మంజులవాణి అన్నారు. గురువారం మండలంలోని చాపిరేవుల జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పోటీలను నిర్వహిస్తుందన్నారు. మండలంలోని 16 సచివాలయాల పరిధిలో ఆటల పోటీలను నిర్వహించారు. చాపిరేవులలో జరిగిన పోటీల్లో ఎంపీడీఓ సుగుణశ్రీ , పీఎస్ అంకన్న పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : ఆడుదాం ఆంధ్ర పోటీల్లో మూడవ రోజు మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల్లో ఖోఖో పోటీలు గురువారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మహిళలు, హరివరం ఉన్నత పాఠశాల మైదానంలో పురుషులు ఖోఖో పోటీల్లో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వారిని ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ మేకల ఓబులేస్, పంచాయతీ కార్యదర్శి జయరామిరెడ్డి, శేఖర్‌బాబు అభినందించారు.

శిరివెళ్ల: మండలంలో 16 గ్రామ సచివాలయాల్లో గురువారం ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు కొనసాగాయి. ఆటల్లో 3,448 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. 4 టీంలు కబడ్డీ, ఒక టీం ఖోఖో, 4 టీంలు క్రికెట్,బాల్ బ్యాడ్మింటన్ ఆడుతున్నాయి. గురువారం యర్రగుంట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో సర్పంచు అయ్యలూరి సుభహాన్ క్రికెట్ పోటీలను ఆరంభించారు. ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం పోటీలను పర్యవేక్షించారు.

రుద్రవరం: మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు పోటాపోటీగా సాగుతున్నాయి. క్రికెట్, వాలీబాల్ కబడ్డీ, ఖో–ఖో, బ్యాడ్మింటన్ పోటీలను షెడ్యూల్ ప్రకారం నిహిస్తున్నారు. గురువారం ఆలమూరులో క్రికెట్, హరినగరంలో వాలీబాల్ పోటీలు సాగాయి.

గోస్పాడు:ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలతో గ్రామస్థాయి క్రీడాకారుల్లో ఉత్తేజం వచ్చిందని ఎంపీడీఓ అనసూయ, తహసీల్దార్ విజయశేఖర్ అన్నారు. మండలంలోని దీబగుంట్ల, యాళ్లూరు, గోస్పాడు గ్రామాల్లోని క్రీడా మైదానాల్లో గురువారం బ్యాడ్మింటన్, ఖోఖో, క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఎంఈఓలు అబ్దుల్‌కరీం, సురేంద్రనాథ్ పాల్గొన్నారు.

నంద్యాల(సిటీ): పట్టణంలో ఆడుదాం ఆంధ్రలో యువత పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలోని మైదానాలు గురువారం వీక్షకులతో సందడిగా మారాయి. పట్టణంలోని 7 క్రీడా మైదానాల్లో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, షటిల్, ఖోఖో తదితర ఆటలు ఆడారు.

- కేఎస్ఎం మున్సిపల్ హైస్కూల్‌లో 10వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడలను మున్సిపల్ హైస్కూల్ పీడీ శివకుమార్ పర్యవేక్షించారు.
- పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మహిళలకు ఖోఖో, పురుషులకు బ్యాడ్మింటన్ పోటీలను టెక్కే మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం ఖాదర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
- నందమూరి నగర్ టీమ్–1 ముందుగా బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 167 పరుగులు చేయగా, నందమూరి నగర్ టీమ్–2ను 44 పరుగులకే ఆలవుట్ అయ్యింది.

చాగలమర్రి: మండలంలోని పెద్దబోధనం, చాగలమర్రిలోని సచివాలయస్థాయి క్రీడా పోటీలను ఎంపీడీఓ మహబూబ్‌దౌలాగురువారం ప్రారంభించారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్థానిక 5 సచివాలయల పరిధిలో నిర్వహించిన వాలీబాల్, ఖోఖో, క్రికెట్ పోటీల నిర్వహణను పర్యవేక్షించారు. మండలంలోని 17 సచివాలయాలకు సంబంధించి క్రికెట్‌కు సంభంధించి 65, బ్యాడ్మింటన్ పురుషులు 53, మహిళలు 37, వాలీబాల్ 22, కబడ్డీ 32, మహిళలు 4, ఖోఖో పురుషులు 7, మహిళలు 8 జట్లు పాల్గొన్నాయి. ఇన్‌చార్జ్ ఈఓ నాగమణి, సర్పంచ్‌లు ముడియం శివమ్మ, యామా నర్సమ్మ పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీపీఓ



హరివరంలో ఖోఖో ఆడుతున్న దృశ్యం



హరినగరం వద్ద వాలీబాల్ ..



బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు



పెద్దబోధనంలో టాస్ వేస్తున్న ఎంపీడీఓ